# TELUGU

## STANDARD 2

# తెలుగు వాచకం

**TEACHER'S GUIDE**



**MINISTRY OF EDUCATION & HUMAN RESOURCES**

# పాఠం 1

ఈ పాఠం మొదలు పెట్టేముందు కొంత వరకు వాచిక చర్యలు చేయాలి. శరీర భాగాలను చూపిస్తూ పునశ్చరణ చేయించాలి.

**<u>లక్ష్యం</u>: అక్షర బోధన - అ, ఆ, త, ట, ల**

**పఠనం, రాత పనులు**

ఈ పాఠంలో రూపసామ్యత పద్ధతిని అవలంబించి అక్షర బోధన ప్రవేశపెట్టబడింది.కాబట్టి ప్రతి పాఠాన్ని " shapes and similarities" అనుకూలంగా బోధన జరగాలి. ఈ పాఠంలో " అ, ఆ, ట, త, ల" అనే అక్షరాల బోధనతో మొదలయింది. ఇక్కడ "తల, ఆట, అది, లత" అనే పదాలు ప్రవేశపెట్టబడ్డాయి

**వాచిక చర్య 1:**

ఉపా: రవీ! నీ తల చూపించు!

రవి : ఇది నా తల.

ఉపా: (వేరే అబ్బాయి తల చూపిస్తూ)

ఇది ఎవరి తల?

రవి: ఇది కవి తల.

ఉపా: ఇది లత తలా?

పిల్లలు: కాదు, ఇది లత తల కాదు.ఇది ....... తల.

**వాచిక చర్య 2:**

ఉపా: పిల్లలారా! ఇది డొమినొ ఆట.

డొమినొ ఒక ఆట.

ఇది లుడొ ఆట.

లుడొ ఒక ఆట.

ఇది బంతి. బంతితో ఆడుతాం.

బంతితో ఏమి చేస్తాం?

పిల్లలు: బంతితో ఆట ఆడుతాం.

ఉపా: బంతి ఆట ఒక ఆట.

**వాచిక చర్య 3:**

ఉపా: రామూ! నీకు బొంగరం ఆట తెలుసా?

రాము: లేదండి, నాకు తెలీదు.

ఉపా: ఇది బొంగరం ఆట.( బొంగరం చూపిస్తూ)

ఉపా: రవీ! నీకు బంతి ఆట తెలుసా?

రవి : అవునండి, నాకు తెలుసు.

ఉపా: లతా! నీకు బొమ్మ ఆట తెలుసా?

లత : అవునండి, నాకు తెలుసు.

ఉపా: ఇంకా కొన్ని ఆటల పేర్లు చెప్పండి.

పిల్లలు: లెగో, పజల్, Carom, badminton...

**వాచిక చర్య 4.**

ఉపా: ఇది డొమినొ ఆట.( కార్డుతో చేయబడిన డొమినొ ఆట పిల్లలకు ఇచ్చి ఆడించాలి)

రవీ!రామూ! రండి!, డొమినొ ఆట ఆడండి!

( పిల్లలు ఆడుతారు)

ఉపా: రవీ! ఏమి చేస్తున్నావు?

రవి: నేను ఆడుతున్నాను.

ఉపా: రామూ! ఏమి చేస్తున్నావు?

రాము: నేను ఆడుతున్నాను.

ఉపా: ఏ ఆట ఆడుతున్నావు?

రాము: నేను డొమినొ ఆట ఆడుతున్నాను మొ//.

ఈ పాఠంలో " అ, ఆ, ట, త, ల" అనే అక్షరాలు ప్రవేశ పెట్టబడ్డాయి. ఈ అక్షరాలను ఉపయోగించి చిన్న చిన్న వాక్యాలు ఇవ్వబడ్డాయి. పాఠం చివర కొన్ని అభ్యాసాలు ఇవ్వబడ్డాయి.

ఈ పాఠాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు మొట్టమొదట బొమ్మలతో కూడిన పదాలను చూపించి, చదివి వినిపించాలి. ఇక్కడ,

ఉచ్చారణ భేదాలూ, లిఖిత భేదాలూ స్పష్టంగా బోధించాలి. బొమ్మల కింద ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న వాక్యాలు చదివించాలి. ముందు  ఉపాధ్యాయుడు వాటిని చదివి వినిపించాలి.

వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులున్నప్పుడు సరిదిద్దాలి.

పాఠంలో పిల్లలకు తెలియని పదాలు ఉంటే ఉపాధ్యాయుడు వాటి బొమ్మలను చూపించి, లేదా వస్తువులను చూపించి వాళ్లకు అర్థమయ్యే విధంగా చెప్పాలి.

పుట 2: అభ్యాసం 2లో ప్రవేశ పెట్టబడిన అక్షరాలను చదివి పిల్లలు మళ్లీ రాయాలి.

పుట 3: అభ్యాసం 3లో రాసిన పదాలూ, వాక్యాలూ చదివిన తర్వాత ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 4: అభ్యాసం 5లో ప్రతి పదానికి ఒక ఖాళీ స్థలం ఉంది. పిల్లలు ఆ ఖాళీ స్థలాన్ని సరియైన అక్షరంతో పూరించాలి.

పుట 4: ఈ పుటలో "ఆడుకో పాడుకో" అనే వారాల పాటను బోధించాలి.

పుట 5/6: అభ్యాసం 6లో పిల్లలకు ఇచ్చిన అక్షరాలను కత్తరించి డొమినో ఆటలా పదాలు తయారు చేయాలి. డొమినో ఆట తయారు చేసిన తర్వాత పిల్లలచే అక్షరాలను కలిపి ఆడించాలి.

పుట 7: విద్యార్థులకు ఇచ్చిన అక్షరాలతో నేర్చుకున్న పదాలు తయారు చేయాలి.

పుట 8: ఈ పుటలో విద్యార్థులు తెలుగు భాషలో వాడే " ౧, ౨, ౩, ౪, ౫" అనే తెలుగు అంకెల గురించి తెలుసుకోవాలి.

పుట 9: అభ్యాసం 9 లో పిల్లలచేత ఎడమ పక్క ఉన్న వేళ్లను లెక్కపెట్టి కుడి పక్కలో ఉన్న బొమ్మలతో జతపరచాలి.

## పునశ్చరణ అభ్యాసాలు 1

పుట 10: అభ్యాసం 1 లో ఉన్న ప్రశ్నలు టీచరు పిల్లలతో వాచిక చర్యగా చేయాలి. పిల్లలు ఆ ప్రశ్నలకు చిన్న చిన్న వాక్యాలలో జవాబులు చెప్పగలగాలి.

పుట 10: అభ్యాసం 2లో ఇచ్చిన బొమ్మలను చూసి సరియైన పదాలతో

ఖాళీలను పూరించాలి.

## **పాఠం 2**

**లక్ష్యం: అక్షర బోధన - ఇ, ఈ, క, గ, స**

**పఠనం, రాత పనులు**

ఈ పాఠం చేసేముందు ఈ కింది వాచిక చర్యలు చేయాలి.

**వాచిక చర్య: 1.**

ఉపా: ఇది కలం.

ఇది పంతులమ్మ/పంతులుగారి కలం.

రవీ! నీ దగ్గర కలం ఉందా?

రవి: అవునండి పంతులమ్మ/పంతులుగారు.

ఉపా: అది ఎర్రని కలమా?

రవి: కాదండి, పంతులమ్మ/పంతులుగారు ఇది నల్లని కలం.

ఉపా: నీ దగ్గర ఎర్రని కలం లేదా?

రవి: లేదండి, పంతులమ్మ/పంతులుగారు.

**వాచిక చర్య: 2.**

ఉపా: రవీ! నీ దగ్గర కలం ఉందా?

రవి : లేదండి, పంతులమ్మ/పంతులుగారు నా దగ్గర కలం

లేదు.

ఉపా: పెన్సిలు ఉందా?

రవి : లేదండి, పంతులమ్మ/పంతులుగారు.

ఉపా: మరి ఏం ఉంది?

రవి : బలపం ఉంది.

ఉపా: ఇది పంతులమ్మ/పంతులుగారి పుస్తకం.

ఉపా: నీ దగ్గర రాత పుస్తకం ఉందా?

రవి : లేదండి, పంతులమ్మ/పంతులుగారు నా దగ్గర రాత పుస్తకం లేదు.

ఉపా: నీ దగ్గర పుస్తకం ఉందా?

రవి : లేదండి, నా దగ్గర పుస్తకం లేదు.

ఉపా: మరి ఏం ఉంది?

రవి : పలక ఉంది.

ఈ పాఠంలో " ఇ,ఈ, క, గ, స" అనే అక్షరాలు ప్రవేశ పెట్టబడ్డాయి. ఈ అక్షరాలతో కొన్ని పదాలు రాయబడ్డాయి. కింద చిన్న చిన్న వాక్యాలు కూడ ఉన్నాయి.

పాఠం 1 లో అక్షరాలూ, పదాలూ బోధించినట్లే " ఇ,ఈ, క, గ, స" ల మధ్య ఉన్న సామ్యతలూ, ఉచ్చారణ బేధాలూ స్పష్టంగా బోధించాలి. పిల్లలు బొమ్మల పక్క ఉన్న పదాలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న వాక్యాలు చదివించాలి. తొలి పాఠంలో చెప్పిన విధంగా, ముందు ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి. తర్వాత ప్రతి పిల్లవాడి చేత చదివించాలి. ఈ వాక్యాలను తెల్లబల్లమీద రాసి చదివించాలి. వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పుల్ని సరిదిద్దాలి.

పుట 11/12: ఈ పుటలో ప్రవేశ పెట్టబడిన పదాల్ని, వాక్యాల్ని పిల్లలు చదవాలి. పదాల్ని, వాక్యాల్ని చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులున్నప్పుడు వాటిని సరిదిద్దాలి.

పుట 12/13: అభ్యాసం 2 లో ప్రవేశ పెట్టబడిన అక్షరాలను పిల్లలు మళ్ళీ రాయాలి.

పుట 13: అభ్యాసం 3 లో రాసిన పదాలను ఖాళీ స్థలంలో మళ్ళీ రాయాలి.

పుట 14: అభ్యాసం 4 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 14: అభ్యాసం 5 లో ప్రతి పదానికి ఒక ఖాళీ స్థలం ఉంది. పిల్లలు సరియైన అక్షరంతో ఆ ఖాళీ స్థలాన్ని పూరించాలి.

పుట 15: అభ్యాసం 6 లో టీచరు బొమ్మలను చూపిస్తూ పిల్లలకు మంచి అలవాట్లను గురించి కొన్ని వాక్యాలు చెప్పాలి.

పుట 15: సి.డిలో " పొద్దున్నె మనం లేవాలి" అనే పాట నేర్పించాలి.

పుట 16: అభ్యాసం 7 లో, పదాలు పట్టికలో ఉన్నాయి. ఇచ్చిన ఉదాహరణను అనుసరించి వాటిని వెతికి వాటి చుట్టు గుండ్రం గీయించాలి.

పుట 17: ఇక్కడ స్వాతంత్ర్య దినోత్సవం గురించి  ఒక చిన్న పద్యం రాయబడింది. అందులో ప్రతి వాక్యం చెప్పి, పిల్లలచే పాడించాలి.

# పునశ్చరణ అభ్యాసాలు 2

పుట 18: అభ్యాసం 1 లో వాచిక చర్యగా టీచరు పిల్లలకు ప్రశ్నలు వేస్తారు. పిల్లలు ఆ ప్రశ్నలకు చిన్న చిన్న వాక్యాలలో జవాబులు చెప్పగలగాలి.

పుట 18: అభ్యాసం 2 లో ఇచ్చిన పట్టికలో కొన్ని అక్షరాలు రాయబడ్డాయి. ఇచ్చిన బొమ్మల సహాయంతో పిల్లలు పట్టికలో ఉన్న ఖాళీలలో సరియైన అక్షరాలు రాసి పదాన్ని పూరించాలి.

## పాఠం 3

**లక్ష్యం: అక్షర బోధన - ఉ, ఊ, మ, య, న**

**పఠనం, రాత పనులు**

ఈ పాఠం మొదలు పెట్టేముందు కొంత వరకు వాచిక చర్యలు చేయాలి.

వాచిక చర్య: 1.

ఉపా: ఇది ఉంగరం.

ఇది ఎవరి ఉంగరం?

పిల్లలు: ఇది పంతులమ్మ ఉంగరం.

ఉపా: పంతులమ్మ ఉంగరం ఎలా ఉంది?

పిల్లలు: పంతులమ్మ ఉంగరం అందంగా ఉంది.

పుట 19:

ఉపా : పిల్లలారా! ఊయల ఆట తెలుసా?

పిల్లలు: అవునండి పంతులమ్మ/పంతులుగారు మాకు తెలుసు.

ఉపా: ఊయల చూశారా?

పిల్లలు: అవునండి, పంతులమ్మ/పంతులుగారు చూశాం.

ఉపా: లతా! మీ ఇంటిలో ఊయల ఉందా?

లత:		లేదండి, పంతులమ్మ/పంతులుగారు మా ఇంటిలో ఊయల లేదు.

పై సూచించినట్లు వేరే పదాలు కూడా ప్రవేశించబడ్డాయి. ఈ పాఠంలో "ఉ, ఊ, మ, య, న"అనే అక్షరాలు ప్రవేశ పెట్టబడ్డాయి. ఈ అక్షరాలతో కొన్ని పదాలు రాయబడ్డాయి. కింద చిన్న చిన్న వాక్యాలు కూడ ఉన్నాయి.

పాఠం 1 లో చేసినట్లు అక్షరాలూ, పదాలూ బోధించాలి. "ఉ, ఊ, మ, య, న" ల మధ్య ఉన్న సామ్యతలూ, ఉచ్చారణ బేధాలూ స్పష్టంగా బోధించాలి. బొమ్మల పక్క ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న వాక్యాలు చదివించాలి. తొలి పాఠంలో చెప్పినట్లు, ముందు ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి. తర్వాత ప్రతి పిల్ల చేత చదివించాలి. ఈ వాక్యాలను తెల్లబల్లమీద రాసి చదివించాలి. వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులున్నప్పుడు సరిదిద్దాలి.

పుట 20/21:	అభ్యాసం 2 లో ప్రవేశ పెట్టబడిన అక్షరాలను పిల్లలు మళ్లీ రాయాలి.

పుట 21: అభ్యాసం 3 లో రాసిన పదాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 22: అభ్యాసం 4 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 23: అభ్యాసం 5 లో ప్రతి పదానికి ఒక ఖాళీ స్థలం ఉంది. పిల్లలు ఆ ఖాళీ స్థలాన్ని సరియైన అక్షరంతో పూరించాలి.

పుట 23: అభ్యాసం 6 లో కొన్ని వాక్యాలు ఇవ్వబడ్డాయి. కాని వాక్యంలో పదాలు సరియైన క్రమంలో లేవు. పిల్లలు పదాలను సరియైన క్రమంలో పెట్టి వాక్యాలు సరిగా రాయాలి.

## పునశ్చరణ అభ్యాసాలు 3

పుట 24: అభ్యాసం 1 లో వాచిక చర్యగా టీచరు పిల్లలకు ప్రశ్నలు వేస్తారు. పిల్లలు ఆ ప్రశ్నలకు చిన్న చిన్న వాక్యాలలో జవాబులు చెప్పగలగాలి.

పుట 24: అభ్యాసం 2 లో బొమ్మల సహాయంతో పిల్లలు సరియైన పదం ఎన్నుకుని వాక్యంలో ఉన్న ఖాళీ స్థలాన్ని పూరించాలి.

## పాఠం 4

**లక్ష్యం: అక్షర బోధన - ఒ, ఓ జ, ద, డ**

**పఠనం, రాత పనులు**

ఈ పాఠం మొదలు పెట్టేముందు కొంత వరకు వాచిక చర్యలు చేయాలి.

వాచిక చర్య: 1.

ఉపా: రవీ! నీవు ఓడను చూశావా?

రవి: అవునండి, పంతులమ్మ/పంతులుగారు.
చూశాను/లేడండి, పంతులమ్మ/పంతులుగారు
చూడలేదు.

ఉపా: ఎక్కడ చూశావు?

రవి: పోర్ట్ లూయిలో చూశాను.

ఉపా: నీవు పోర్ట్ లూయి వెళ్లావా?(రాజును సంబోధిస్తూ)

రాజు: వెళ్లానండి.

ఉపా:	ఎలా వెళ్లావు? బస్సులో వెళ్లావా లేదా కారులో
	వెళ్లావా?

రాజు:	నేను బస్సులో వెళ్లాను.

ఉపా:	రాముూ! నీవు ఓడ చూశావా?

రాజు:	అవునండి, పంతులమ్మ/పంతులుగారు చూశాను.

ఉపా:	ఎక్కడ చూశావు?

రాజు:	పోర్ట్ లూయిలో చూశాను.

ఉపా:	నీవు పోర్ట్ లూయికి వెళ్లావా?

రాజు:	అవునండి, పంతులమ్మ/పంతులుగారు వెళ్లాను.

ఉపా:	ఎలా వెళ్లావు? బస్సులో వెళ్లావా లేదా కారులో
	వెళ్లావా?

రాజు:	నేను కారులో వెళ్లాను.

ఉపా:	ఓడ చిన్నదా? పెద్దదా?

పిల్లలు:	ఓడ పెద్దది.

ఈ పాఠంలో " ఒ, ఓ జ, ద, డ"అనే అక్షరాలు ప్రవేశ పెట్టబడ్డాయి. ఈ అక్షరాలతో కొన్ని పదాలు రాయబడ్డాయి. కింద చిన్న చిన్న వాక్యాలు కూడ ఉన్నాయి.

పాఠం 1 లో చేసినట్లు అక్షరాలూ, పదాలూ బోధించాలి. "ఒ, ఓ జ, ద, డ" ల మధ్య ఉన్న సామ్యతలూ, ఉచ్చారణ బేధాలూ స్పష్టంగా బోధించాలి. బొమ్మల పక్క ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న వాక్యాలు చదివించాలి. తొలి పాఠంలో చెప్పినట్లు, ముందు ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి. తర్వాత ప్రతి పిల్లవాడిచేత చదివించాలి. ఈ వాక్యాలను తెల్లబల్ల మీద రాసి చదివించాలి. వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులున్నప్పుడు సరిదిద్దాలి.

పుట 26: ఈ అభ్యాసం 2 లో ప్రవేశ పెట్టబడిన అక్షరాలను పిల్లలు మళ్లీ రాయాలి.

పుట 27: ఈ అభ్యాసం 3 లో రాసిన పదాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 28: ఈ అభ్యాసం 4 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 28/29: అభ్యాసం 5 లో పట్టిక పై భాగంలో అక్షరాలు సరియైన క్రమంలో లేవు. పక్క ఉన్న బొమ్మను చూసి పిల్లలు అక్షరాలను క్రమంలో పెట్టి పదాన్ని సరిగా రాయాలి.

పుట 29: అభ్యాసం 6 లో ఇచ్చిన పట్టికలో కొన్ని అక్షరాలు రాయబడ్డాయి. ఇచ్చిన బొమ్మల సహాయంతో పిల్లలు పట్టికలో ఉన్న ఖాళీలలో సరియైన అక్షరాలు రాసి పదాన్ని పూరించాలి.

పుట 30: ఈ పుటలో ఉన్న ఉగాది పద్యం టీచరు పిల్లలకు బోధించాలి. ఈ పద్యం బోధించేటప్పుడు ఉగాది గురించి పిల్లలకు కొన్ని వివరాలు ఇవ్వాలి.

పుట 31: ఈ పుటలో కొన్ని బొమ్మలు ఉన్నాయి. బొమ్మల ద్వారా పిల్లలకు " తిను, తాగు " మొదలైన క్రియలు బోధించాలి.

# పునశ్చరణ అభ్యాసాలు 4

పుట 32: అభ్యాసం 1 లో వాచిక చర్యగా టీచరు కొన్ని ప్రశ్నలు వేస్తారు. పిల్లలు ఆ ప్రశ్నలకు చిన్న చిన్న వాక్యాలలో జవాబులు చెప్పగలగాలి.

పుట 32: అభ్యాసం 2 లో ఇచ్చిన పదాలూ, వాక్యాలూ పిల్లలు చదవాలి.

పుట 32: అభ్యాసం 3 లో ఈ పుటలో టీచరు పిల్లలతో ఉక్తపదలేఖన చేయాలి. తప్పులు ఉంటే వాటిని సవరించాలి.

## పాఠం 5

**లక్ష్యం: అక్షర బోధన - ప, బ చ, వ**

**పఠనం, రాత పనులు**

ఈ పాఠం మొదలు పెట్టేముందు కొంత వరకు వాచిక చర్యలు చేయాలి.

**వాచిక చర్య: 1.**

ఉపా: పిల్లలారా! ఇది వల. చెప్పండి.

పిల్లలు: అది వల.

ఉపా: వల ఎక్కడ చూశారు?

ఉమ: సముద్రం దగ్గర, ఇసక మీద...

ఉపా: వలలో ఏముంటాయి? మీకు తెలుసా?

పిల్లలు: చేపలు.

ఉపా: మీరు చేపలు చూశారా?

పిల్లలు: అవునండి, పంతులమ్మ/పంతులుగారు చూశాం.

ఉపా: ఎక్కడ చూశారు?

వనజ: సంతలో చేపలు చూశాను.

**వాచిక చర్య: 2.**

ఉపా: పిల్లలారా! ఇది ఏ బొమ్మ, తెలుసా?

(మంచం బొమ్మ చూపిస్తూ)

పిల్లలు: అవునండి, పంతులమ్మ/పంతులుగారు ఇది మంచం బొమ్మ.

ఉపా: రాజు! నీకు మంచం ఉందా?

రాజు: అవునండి, పంతులమ్మ/పంతులుగారు నాకు మంచం ఉంది.

ఉపా: నీ మంచం చిన్నదా? పెద్దదా?

రాజు: నా మంచం చిన్నది.

ఉపా: రవీ! నీ మంచం చిన్నదా? పెద్దదా?

రవి: నా మంచం పెద్దది.

ఉపా: అమలా! నీ మంచం చిన్నదా?పెద్దదా?

అమల: నా మంచం చిన్నది.

**వాచిక చర్య: 3.**

(బడి ఆవరణలో బండ ఉంటే టీచరు పిల్లలను బయటకు తీసుకు వెళ్లాలి, లేదా తరగతిగదిలోకి ఒక చిన్న బండ తెచ్చి బోధన చేయాలి)

ఉపా: పిల్లలారా! ఇది ఏమిటి తెలుసా?

పిల్లలు: అవునండి, ఇది బండ.

ఉపా: రమణా! ఇది చిన్న బండా? పెద్ద బండా?

రమణ: ఇది చిన్న బండ.

ఉపా: అంజనా ఈ బండ రంగు ఏమిటి?

అంజన: ఈ బండ నలుపు రంగు.

ఉపా: రమణా! బండ మీద కూర్చో!

రమణ: ( బండ మీద కూర్చొంటాడు ).

ఉపా: రమణ ఎక్కడ కూర్చొన్నాడు.

ఈ పాఠంలో "ప, బ, చ, వ"అనే అక్షరాలు ప్రవేశ పెట్టబడ్డాయి. ఈ అక్షరాలతో కొన్ని పదాలు రాయబడ్డాయి. కింద చిన్న చిన్న వాక్యాలు కూడా ఉన్నాయి.

పాఠం 1 లో చేసినట్లు అక్షరాలూ, పదాలూ బోధించాలి. "ప, బ, చ, వ" ల మధ్య ఉన్న సామ్యతలూ, ఉచ్చారణ బేధాలూ స్పష్టంగా బోధించాలి. బొమ్మల పక్క ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న వాక్యాలు చదివించాలి. తొలి పాఠంలో చెప్పినట్లు, ముందు ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి. తర్వాత  పిల్లలచేత చదివించాలి. ఈ వాక్యాలను తెల్లబల్లమీద రాసి చదివించాలి. వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులున్నప్పుడు వాటిని సరిదిద్దాలి.

పుట 34: అభ్యాసం 2 లో ప్రవేశ పెట్టబడిన అక్షరాలను పిల్లలు మళ్లీ రాయాలి.

పుట 35: అభ్యాసం 3 లో రాసిన పదాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 36: అభ్యాసం 4 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 36: టీచరు ఈ కింది పద్యాన్ని బోధించాలి.

**పద్యం**

ఉమ ఉదయం లేచింది
పలక బలపం తీసింది
పడవ బొమ్మ గీసింది
అటు వైపు చూసింది
అమ్మకు ఇచ్చింది

పుట 37: అభ్యాసం 5 లో ఇచ్చిన చదరాలన్ని కత్తరించి పిల్లలచే ఒక డొమినొ ఆట తయారు చేయించి ఆడించాలి.

పుట 39: టీచరు ఈ అభ్యాసంలో ఇచ్చిన ఇంద్రియాల గురించి పిల్లలకు తెలియజేయాలి.

పుట 40: అభ్యాసం 7 లో రెండు పక్కల్లో ఉన్న బొమ్మలను జతపరచాలి.

## పునశ్చరణ అభ్యాసాలు 5

పుట 41: అభ్యాసం 1 లో ఇచ్చిన పట్టికలో కొన్ని అక్షరాలు రాయబడ్డాయి. ఇచ్చిన బొమ్మల సహాయంతో పిల్లలు పట్టికలో ఉన్న ఖాళీలలో సరియైన అక్షరాలు రాసి పదాన్ని పూరించాలి.

పుట 41: అభ్యాసం 2 లో కొన్ని వాక్యాలు ఇవ్వబడ్డాయి. కాని వాక్యంలో పదాలు సరియైన క్రమంలో లేవు. పిల్లలు పదాలను సరియైన క్రమంలో పెట్టి వాక్యాలు సరిగా రాయాలి.

పుట 42: అభ్యాసం 3 లో కొన్ని పదాలతోపాటు బొమ్మలు కూడా ఉన్నాయి. ప్రతి పదంలో ఒక ఖాళీ స్థలం ఉంది. బొమ్మ సహాయంతో పిల్లలు సరియైన అక్షరంతో ఖాళీ స్థలాన్ని పూర్తి చేయాలి.

పుట 43: ఈ పుటలో ఒక పూవు బొమ్మ ఉంది. పూవు మధ్య భాగంలో"ల" అనే అక్షరం ఉంది. పూవుకు ప్రతి రేకులో కొన్ని అక్షరాలు ఉన్నాయి. రేకులో ఉన్న అక్షరాలను

మధ్య భాగంలో ఉన్న అక్షరంతో కలిపి పదాలు రాయాలి. ముందు టీచరు తెల్లబల్లమీద ఈ అభ్యాసం చేసి చూపించాలి.

# పాఠం 6

**లక్ష్యం: అక్షర బోధన – ఆ - ా**

**పఠనం, రాత పనులు**

ఈ పాఠంలో "ా" అనే దీర్ఘం ప్రవేశ పెట్టబడింది. ఈ దీర్ఘంతో కొన్ని పదాలు రాయబడ్డాయి. కింద చిన్న చిన్న వాక్యాలు కూడా ఉన్నాయి. ఈ పాఠంలో దీర్ఘాలూ, పదాలూ బోధించాలి. "✓ , ా " ల మధ్య అంటే " క, గ, చ, త, ద, న, ర" లకు " కా, గా, చా, తా, దా, నా, రా " లకు గల ఉచ్చారణ భేదాలు స్పష్టంగా బోధించాలి. అక్షరానికి తలకట్టు " ✓ "తీసి దీర్ఘాన్ని " ా " ఏ విధంగా జోడించాలో ఉపాధ్యాయుడు పిల్లలకు నేర్పాలి.

బొమ్మల పక్క ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న వాక్యాలు చదివించాలి. తొలి పాఠంలో చెప్పినట్లు,

ముందు ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి. తర్వాత  పిల్లలు చదివించాలి. ఈ వాక్యాలను తెల్లబల్లమీద రాసి చదివించాలి. వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులుంటే వాటిని సరిదిద్దాలి.

పుట 44: అభ్యాసం 2 లో ఇచ్చిన పట్టికలో ప్రతి అక్షరంతో " ా " అనే దీర్ఘం ఎలా జోడించాలని జాగ్రత్తగా గుర్తించి, పక్కన ఖాళీ స్థలంలో అక్షరాలను మళ్లీ రాయాలి.

**వాచిక చర్య:** **1.**

పుట 45:

(తరగతిగదిలో కొన్ని కూరగాయలు తీసుకుని రావాలి. లేదా కూరగాయల బొమ్మలు ఉండాలి)

ఉపా: పిల్లలారా! ఇది ఏ కాయ, తెలుసా?

పిల్లలు: అవునండి, పంతులమ్మ/పంతులుగారు ఇది కాకరకాయ.

ఉపా: వనజా! కాకరకాయ ఏమిటి?

వనజ: కాకరకాయ ఒక కాయ. ఒక కూరగాయ.

ఉపా: రవీ! కాకరకాయ రంగు ఏమిటి?

రవి:	కాకరకాయ ఆకుపచ్చ రంగు.

ఉపా:	రాజు!నీకు కాకరకాయ ఇష్టమా?

రాజు:	లేదండీ, పంతులమ్మ/పంతులుగారు నాకు ఇష్టం లేదు.

ఉపా:	కాకరకాయ ఎక్కడ చూశారు?

పిల్లలు:	తోటలో, బజారులో, వంటగదిలో...

**వాచిక చర్య:	2.**

ఉపా:	పిల్లలారా! మీకు తాత ఉన్నాడా?

పిల్లలు:	అవునండి, నాకు తాత ఉన్నాడు.

ఉపా:	అంజలీ! మీ తాత పేరేమిటి?

అంజలి:	మా తాత పేరు.....

ఉపా:	రవీ! మీ తాత ఎక్కడ ఉన్నాడు?

రవి:	మా తాత ఇంటిలో ఉన్నాడు.

ఉపా:	మీ తాత ఎటువంటివాడు?

రవి:	మా తాత మంచివాడు.....

పుట 46:	అభ్యాసం 3 లో రాసిన వాక్యాలను మళ్లీ రాయాలి. పిల్లల రాతలు బాగా ఉండటానికి ముందు

ఉపాధ్యాయుడు తెల్లబల్ల మీద రాసి చూపించాలి. పిల్లలు వాటిని చూసిన తర్వాత చదవటానికి ప్రయత్నం చేయాలి.

పుట 47: అభ్యాసం 4 లో పిల్లలు నేర్చుకున్న దీర్ఘాలున్న అక్షరాలను కొత్త పదాలలో గుర్తించగలగాలి. ఇక్కడ ఈ పదాలకు అర్థాలు చెప్పడం అవసరంలేదు. ఈ కొత్త పదాలలో నేర్చుకున్న అక్షరాలను గుర్తించటమే ఉద్దేశంగా ఉండాలి.

పుట 47: "మా తాత" ముఖం అనే పాట పిల్లలకు బోధించాలి.

పుట 48: అభ్యాసం 5 లో ఇచ్చిన బొమ్మల సహాయంతో పిల్లలు ప్రతి వాక్యంలో ఉన్న ఖాళీ స్థలాన్ని పూర్తి చేయాలి.

పుట 49: ఈ పుటలో ఇచ్చిన పట్టికలో ప్రతి అక్షరంతో " ా " అనే దీర్ఘం ఎలా జోడించాలని జాగ్రత్తగా గుర్తించి, పక్కన ఖాళీ స్థలంలో అక్షరాలను మళ్లీ రాయాలి.

**వాచిక చర్య: 1.**

పుట 50:

(తరగతిగదిలో ఒక జామకాయ తీసుకుని రావాలి.

ఉపా: పిల్లలారా! ఇది ఏ కాయ, తెలుసా?

పిల్లలు: అవునండి, ఇది జామకాయ.

ఉపా: రవీ! జామకాయ రంగు ఏమిటి?

రవి: జామకాయ ఆకుపచ్చ రంగు.

ఉపా: రాజు!నీకు జామకాయ ఇష్టమా?

రాజు: ఔనండి, జామకాయ అంటే నాకు చాల ఇష్టం.

పుట 51: అభ్యాసం 8 లో ఇచ్చిన పట్టికలో కొన్ని అక్షరాలు రాయబడ్డాయి. ఒకొక్క చోటలో బొమ్మలు ఉన్నాయి.ఈ బొమ్మల సహాయంతో పిల్లలు పట్టికలో ఉన్న ఖాళీలలో సరియైన అక్షరాలు రాసి పదాన్ని పూరించాలి.

పుట 51: అభ్యాసం 9 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 52-54: అభ్యాసం 10 లో పుట 53 లో ఉన్న పదాలను కత్తిరించి పుట 52 లో ఉన్న బొమ్మల కింద అతికించండి.

పుట 55: అభ్యాసం 11 లో " అందని ద్రాక్ష పళ్లు పుల్లన" అనే ఒక కథ ఉంది. ప్రతి బొమ్మ కింద కొన్ని వాక్యాలు ఉన్నాయి. వాటిని పిల్లలకు స్పష్టంగా వివరించాలి. ఈ కథ సి.డిలో కూడా ఉంది. దానిని పిల్లలకు చూపించాలి.

## పునశ్చరణ అభ్యాసాలు 6

పుట 56: అభ్యాసం 1 లో కొన్ని వాక్యాలు రాసి ఉన్నాయి. పిల్లలు వాటిని జాగ్రత్తగా చదవాలి. ఈ పఠనం చేసేటప్పుడు టీచరు పిల్లల ఉచ్చారణను జాగ్రత్తగా గమనించి, సరిదిద్దాలి.

పుట 56: అభ్యాసం 2 లో ఇచ్చిన బొమ్మల సహాయంతో వాక్యాల్లోని ఖాళీలను పిల్లలు పూర్తి చేయాలి.

పుట 57: అభ్యాసం 3 లో బొమ్మల సహాయంతో " కాయ " అనే పదంతో వేరే పదం జోడించి, పూర్తి పదం రాయాలి.

పుట 57: అభ్యాసం 4 లో టీచరు పిల్లలతో ఉక్తపదలేఖన చేయాలి. తప్పులు ఉంటే వాటిని సవరించాలి.

# పాఠం 7

**లక్ష్యం: అక్షర బోధన – ఇ - " ి "**

**పఠనం, రాత పనులు**

ఈ పాఠంలో "ఇ"కారాన్ని " ి ", ప్రవశ పెట్టబడ్డాయి. వాటిలో కొన్ని పదాలు రాయబడ్డాయి. కింద చిన్న చిన్న వాక్యాలు కూడా ఉన్నాయి. "ి , ✓"ల మధ్య అంటే " క,గ,చ, త, ద, న, డ, ర, మ" లకు " కి, గి, చి, తి, ది, ని, డి, రి, మి" లకు ఉచ్చారణ భేదాలను స్పష్టంగా బోధించాలి. "✓"తీసీ " ి " ఏ విధంగా జోడించి ఉపయాగించాలో ఉపాధ్యాయుడు పిల్లలకు నేర్పాలి. బొమ్మల పక్క ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న

వాక్యాలు చదివించాలి. తొలి పాఠంలో చెప్పినట్లు, ముందు ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి. తర్వాత  పిల్లల చేత చదివించాలి. ఈ వాక్యాలను తెల్లబల్లమీద రాసి చదివించాలి. వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో లేదో గమనించి, తప్పులున్నప్పుడు సరిదిద్దాలి.

పుట 58: అభ్యాసం 1 లో ఇచ్చిన పట్టికలో ప్రతి అక్షరంతో "ఇకారం"  ఎలా జోడించాలని జాగ్రత్తగా గుర్తించి, పక్కన ఖాళీ స్థలంలో అక్షరాలను మళ్లీ రాయాలి.

**వాచిక చర్య: 1.**

పుట 59-60:

ఉపా: అంజలీ, నీ సంచి చూపించు!

అంజలి: ఇది నా సంచి.

ఉపా: అంజలి సంచి చిన్నదా, పెద్దదా?

పిల్లలు: అంజలి సంచి పెద్దది.

ఉపా: అంజలి సంచి ఎక్కడ ఉంది?

పిల్లలు: అంజలి సంచి మేజామీద ఉంది.

**వాచిక చర్య: 2.**

ఉపా: మీరు ఎక్కడ ఉన్నారు?

పిల్లలు: అవునండి, పంతులమ్మ/పంతులుగారు మేం బడిలో ఉన్నాం.

ఉపా: రమణా, మీ బడి పేరేమిటి?

రమణ: మా బడి పేరు......

ఉపా: మీ బడి చిన్నదా, పెద్దదా?

పిల్లలు: మా బడి పెద్దది.

ఉపా: మా తెలుగు తరగతిగదిలో గడియారం ఉందా?

పిల్లలు: అవునండి, పంతులమ్మ/పంతులుగారు ఉంది.

ఉపా: ఈ గడియారం ఎలా ఉంది?

పిల్లలు: ఈ గడియారం గుండ్రంగా ఉంది.

పుట 60: అభ్యాసం 3 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 61: అభ్యాసం 4 లో ఇచ్చిన పట్టికలో ప్రతి అక్షరంతో "ఇకారం" ఎలా జోడించాలని జాగ్రత్తగా గుర్తించి, పక్కన ఖాళీ స్థలంలో అక్షరాలను మళ్లీ రాయాలి.

పుట 62: అభ్యాసం 5 లో పిల్లలు నేర్చుకున్న ఇకార అక్షరాలను కొత్త పదాలలో గుర్తించగలగాలి.

పుట 62: అభ్యాసం 5 లో "అ" అక్షరంతో మిగిత అక్షరాలను జోడించి పదాలు రాయాలి.

పుట 62: ఈ పుటలో పిల్లలకు వాహనాల గురించి నేర్పించాలి. బోధన జరిగిన తర్వాత వాహనాల మీద సి.డిలో ఒక పాట ఉంది.

## పాట

బండెక్కి మనం పల్లెకు పోదాం
సైకిలెక్కి మనం స్కూలుకు పోదాం
బైకెక్కి మనం బజారుకు పోదాం
కారెక్కి మనం షికారుకు పోదాం

బస్సెక్కి మనం ఊరికి పోదాం
రైల్లెక్కి మనం సి.టికి పోదాం
పడవ ఎక్కి పాపి కొండలకు పోదాం
విమానం ఎక్కి విదేశాలకు పోదాం

పుట 64: **లక్ష్యం: అక్షర బోధన – ఈ - " ＿ీ "**

**పఠనం, రాత పనులు**

ఈ పాఠంలో " **ఈ** "కారాన్ని " ＿ీ " , ప్రవశ పెట్టబడ్డాయి.

వాటిలో కొన్ని పదాలు ఉన్నాయి. కింద చిన్న చిన్న వాక్యాలు కూడా

ఉన్నాయి. " ＿ీ, ✓ " ల మధ్య అంటే " క, గ, చ, త, ద, న, డ,

ర, మ" లకు " కీ, గీ, చీ, తీ, దీ, నీ, డీ, రీ, మీ " లకు లిఖిత భేదాలను,

ఉచ్చారణ భేదాలను స్పష్టంగా బోధించాలి. " ✓ " తీసీ " ＿ీ " ఏ

విధంగా జోడించి ఉపయోగించాలో ఉపాధ్యాయుడు పిల్లలకు నేర్పాలి.

బొమ్మల పక్క ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది

అభ్యాసంలో ఉన్న వాక్యాలు చదివించాలి. తొలి పాఠంలో చెప్పినట్లు,

ముందు ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి. తర్వాత పిల్లలు చదివి

వినిపించాలి. ఈ వాక్యాలను తెల్లబల్లమీద రాసి చదివించాలి. వాక్యాలు

చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులున్నప్పుడు సరిదిద్దాలి.

పుట 64/65: అభ్యాసం 7/8 లో ఈ పుటలో ఇచ్చిన పట్టికలో ప్రతి అక్షరంతో " ీ " అనే దీర్ఘం ఎలా జోడించాలని జాగ్రత్తగా గుర్తించి, పక్కన ఖాళీ స్థలంలో అక్షరాలను మళ్లీ రాయాలి.

**వాచిక చర్య:** 1.

పుట 65:

ఉపా: చీమ చూశారా?

పిల్లలు: ఔనండి, పంతులమ్మ/పంతులుగారు చూశాం.

ఉపా: చీమను ఎక్కడ చూశారు?

పిల్లలు: గోడమీద చూశాం....

ఉపా: చీమ చిన్నదా, పెద్దదా?

పిల్లలు: చీమ చిన్నది.

ఉపా: మేజా మీద చీమ ఉందా?

పిల్లలు: ఔనండి పంతులమ్మ/పంతులుగారు మేజా మీద చీమ ఉంది.

లేదండి పంతులమ్మ/పంతులుగారు మేజా మీద చీమ లేదు.

పుట 66: ఈ పుటలో ప్రవేశ పెట్టిన వాక్యాలు పిల్లలు బాగా చదవాలి.

పుట 67: అభ్యాసం 10 లో " చీమ" అనే చిన్న పద్యం టీచరు పిల్లలకు బోధించాలి.

పుట 68: అభ్యాసం 11 లో పిల్లలు నేర్చుకున్న దీర్ఘాలున్న అక్షరాలను కొత్త పదాలలో గుర్తించగలగాలి. ఇక్కడ ఈ పదాలకు అర్థాలు చెప్పడం అవసరంలేదు. ఈ కొత్త పదాలలో నేర్చుకున్న అక్షరాలను గుర్తించటమే ఉద్దేశంగా ఉండాలి.

పుట 68: అభ్యాసం 12 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్ళీ రాయాలి.

పుట 69: అభ్యాసం 13 లో " కింద, మీద" అనే పదాలతో రాసిన వాక్యాలు ఉన్నాయి. పిల్లలు వాటిని అభ్యాసం చేయాలి.

పుట 70: ఈ పుటలో పిల్లలు బొమ్మలను చూసి కథను మౌఖికంగా చెప్పాలి. ఈ అభ్యాసంలో టీచరు సహాయం చాలా అవసరం. ప్రశ్న జవాబుల మూలంగా ఈ అభ్యాసం చక్కగా సాధించవచ్చు. టీచరు పిల్లలతో చిన్న చిన్న ప్రశ్నలు అడిగి, వాళ్లు వాటికి జవాబులు ఇవ్వగలగాలి. ఈ పద్ధతి ద్వారా టీచరు ఈ కథ చక్కగా చెప్పగలగాలి.

## పునశ్చరణ అభ్యాసాలు 7

పుట 71: అభ్యాసం 1 లో ఇచ్చిన బొమ్మల సహాయంతో పిల్లలు వాక్యాల్లో ఖాళీలను పూరించాలి.

పుట 71: అభ్యాసం 2 లో టీచరు పిల్లలతో ఉక్తపదలేఖన చేయాలి. తప్పులు ఉంటే వాటిని సవరించాలి.

పుట 72: అభ్యాసం 3 లో ఇచ్చిన బొమ్మల సహాయంతో పిల్లలు వాక్యాల్లో ఖాళీలను పూరించాలి.

పుట 72: అభ్యాసం 4 లో కొన్ని వాక్యాలు ఇవ్వబడ్డాయి. కాని వాక్యంలో పదాలు సరియైన క్రమంలో లేవు. పిల్లలు పదాలను సరియైన క్రమంలో పెట్టి వాక్యాలు సరిగా రాయాలి.

# పాఠం 8

**లక్ష్యం: అక్షర బోధన – ఉ -ు**

**పఠనం, రాత పనులు**

ఈ పాఠంలో "ఉ"కారాన్ని " ు " , ప్రవేశ పెట్టబడ్డాయి. వాటిలో కొన్నిపదాలు కూడా ఉన్నాయి. కొన్ని చిన్న చిన్న వాక్యాలు కూడా ఉన్నాయి. " ✓, ు " ల మధ్య అంటే " క, గ, చ, త, ద, న, డ, ర, మ" లకు " కు, గు, చు, తు, దు, ను, డు, రు" లకు ఉచ్చారణ భేదాలను స్పష్టంగా బోధించాలి. "✓ "తీసీ " ు " ఏ విధంగా జోడించాలో ఉపాధ్యాయుడు పిల్లలకు నేర్పించాలి. బొమ్మల పక్క ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న

వాక్యాలు చదివించాలి. తొలి పాఠంలో చెప్పినట్లు, ముందు ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి. తర్వాత  పిల్లలచేత చదివించాలి. ఈ వాక్యాలను తెల్లబల్లమీద రాసి చదివించాలి. వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులుంటే వాటిని సరిదిద్దాలి.

పుట 73/74: అభ్యాసం 1/2లో ఇచ్చిన పట్టికలో ప్రతి అక్షరంతో "ఉకారం" ఎలా జోడించాలని జాగ్రత్తగా గుర్తించి, పక్కన ఖాళీ స్థలంలో అక్షరాలను మళ్లీ రాయాలి.

ఈ పాఠం మొదలు పెట్టేముందు కొంత వరకు వాచిక చర్యలు చేయాలి.

పుట 75

**వాచిక చర్య 1:**

ఉపా: పిల్లలారా! కొన్ని పూవుల పేర్లు చెప్పండి!

పిల్లలు: గులాబి పూవు...

ఉపా: రవీ! ఇంకో పూవు పేరు చెప్పు?

రవి: Anthurium. (ఆంథర్యం)

ఉపా: అవును, తెలుగులో కొన్ని పూవుల పేర్లు వినండి.
( పూవులను చూపిస్తూ, లేదా పూవుల బొమ్మలు చూపిస్తూ)

బంతి పూవు.

చేమంతి పూవు.

మందార పూవు.

మల్లె పూవు.

బంతి పూవు ఏ రంగు?( పసుపు బంతి పూవు చూపిస్తూ)

పిల్లలు: బంతి పూవు పసుపు రంగు.

**వాచిక చర్య: 2.**

పుట 75:

ఉపా: కొన్ని జంతువుల పేర్లు చెప్పండి!

పిల్లలు: కుక్క, పిల్లి, ఎలుక.....

ఉపా: ఇది ఏ జంతువు బొమ్మ?( ఆవు బొమ్మ చూపిస్తూ)

పిల్లలు: ఇది ఆవు.

ఉపా: ఆవు పెద్దదా, చిన్నదా?

పిల్లలు: ఆవు పెద్దది.

ఉపా: ఆవు ఏమి ఇస్తుంది?

పిల్లలు: ఆవు పాలు ఇస్తుంది.

పుట 75: అభ్యాసం 3 లో ప్రవేశ పెట్టిన వాక్యాలు పిల్లలు బాగా చదవాలి.

పుట 76: అభ్యాసం 4 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 77: అభ్యాసం 5 లో పిల్లలు నేర్చుకున్న ఉకార అక్షరాలను కొత్త పదాలలో గుర్తించగలగాలి.

పుట 77: అభ్యాసం 6 లో కొన్ని పదాలు ఉన్నాయి. ప్రతి పదంలో ఒక ఖాళీ స్థలం ఉంది. ప్రతి పదం పక్క ఉన్న బొమ్మ సహాయంతో పిల్లలు ఖాళీ స్థలాన్ని పూర్తి చేయాలి.

పుట 78: అభ్యాసం 7 లో ఆకులను రంగులతో ముంచి ప్రింటు చేయాలి.

పుట 79: అభ్యాసం 8 లో ఇచ్చిన బొమ్మను ముక్క ముక్కలు కత్తిరించి ఒక పజల్ తయారు చేయాలి.

**లక్ష్యం: అక్షర బోధన – ఊ -ూ**

**పఠనం, రాత పనులు**

ఈ పాఠంలో " ఊ "కారాన్ని " ూ " , ప్రవేశపెట్టబడ్డాయి. వాటిలో కొన్నిపదాలు రాయబడ్డాయి. కింద చిన్న చిన్న వాక్యాలు కూడా ఉన్నాయి. "ూ, ✓ " ల మధ్య అంటే " క, గ, చ, త, ద, న, డ, ర, మ" లకు " కూ, గూ, చూ,తూ, దూ, నూ, డూ, రూ, మూ " లకు ఉచ్చారణ భేదాలను స్పష్టంగా బోధించాలి. " ✓ "తీసి " ూ " ఏ విధంగా జోడించి ఉపయాగించాలో ఉపాధ్యాయుడు పిల్లలకు నేర్పాలి. బొమ్మల పక్క ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న వాక్యాలు చదివించాలి. ముందు ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి. తర్వాత పిల్లలు చదవాలి. ఈ వాక్యాలను తెల్లబల్లమీద రాసి చదివించాలి. వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులుంటే వాటిని సరిదిద్దాలి.

పుట 81/82: అభ్యాసం 9/10 లో ఇచ్చిన పట్టికలో ప్రతి అక్షరంతో "ఊ" కారం ఎలా జోడించాలని జాగ్రత్తగా గుర్తించి, పక్కన ఖాళీ స్థలంలో అక్షరాలను మళ్లీ రాయాలి.

ఈ పాఠం మొదలు పెట్టేముందు కొంత వరకు వాచిక చర్యలు చేయాలి.

**వాచిక చర్య: 1.**

పుట 83

(బడి ఆవరణలో చెట్టుమీద ఒక గూడు ఉంటే టీచరు పిల్లలను తీసుకుని వెళ్లి చూపించాలి.)

ఉపా: పిల్లలారా! ఈ చెట్టుమీద ఏమి చూశారు?

పిల్లలు: పండు, పక్షి, పూవు.....కాకి.

ఉపా: అక్కడ చూడండి. అది ఒక గూడు. అది కాకి గూడు.

పిల్లలు: ( పైన చూపిస్తూ), అవునండి, పంతులమ్మ/ పంతులుగారు అది ఒక గూడు.

ఉపా: ఆ గూడు చిన్నదా, పెద్దదా?

పిల్లలు: (పైన చూపిస్తూ), ఆ గూడు చిన్నది.

పై ఉదాహరణను అనుసరించి రూపాయి అనే పదం గురించి వాచిక చర్య చేయవచ్చు.

పుట 84: అభ్యాసం 12 లో పిల్లలు నేర్చుకున్న ఊకార అక్షరాలను కొత్త పదాలలో గుర్తించగలగాలి.

పుట 84: ఈ పుటలో " కాకి కాకి నల్లన" అనే చిన్న పాట టీచరు పిల్లలకు బోధించాలి.

పుట 85: అభ్యాసం 13 లో ఇచ్చిన వచన రూపాలను పిల్లలు నేర్చుకోవాలి.

పుట 85: అభ్యాసం 14 లో పై ఇచ్చిన ఉదాహరణను అనుసరించి కింద ఖాళీలను పూరించాలి.

## పునశ్చరణ అభ్యాసాలు 8

పుట 86: అభ్యాసం 1 లో కింద కొన్ని పదాలు ఇవ్వబడ్డాయి. పై ఇచ్చిన పట్టికలో వాటిని వెతకాలి.

పుట 87: అభ్యాసం 2 లో ఇచ్చిన బొమ్మల సహాయంతో పిల్లలు వాక్యాల్లో ఖాళీలను పూరించాలి.

పుట 87: అభ్యాసం 3 లో కొన్ని వాక్యాలు ఇవ్వబడ్డాయి. కాని వాక్యంలో పదాలు సరియైన క్రమంలో లేవు. పిల్లలు పదాలను సరియైన క్రమంలో పెట్టి వాక్యాలు సరిగా రాయాలి.

# పాఠం 9

**లక్ష్యం: అక్షర బోధన – ఎ, ఏ, ఐ**

**పఠనం, రాత పనులు**

పుట 88:

**వాచిక చర్య: 1.**

ఉపా: పిల్లలారా! కొన్ని జంతువుల పేర్లు చెప్పండి.

వనజ: ఆవు.

రవి: మేక.

ఉమ: పిల్లి.

కమల: కుక్క.

అమల: ఎలుక.

ఉపా: మీరు చెప్పిన జంతువులలో చిన్న జంతువు ఏమిటి?

అమల: ఎలుక.

ఉపా: పెద్ద జంతువు ఏమిటి?

దేవి: ఆవు.

ఉపా: భూమిలో అన్నిటికన్న పెద్ద జంతువు ఏమిటి?

: ఏనుగు

ఉపా:	కమలా! నీవు ఏనుగును చూశావా?

కమల:	అవునండి, పంతులమ్మ/ పంతులుగారు చూశాను.

ఉపా:	ఎక్కడ చూశావు?

కమల:	టి.విలో, పుస్తకంలో....

ఈ పాఠంలో "ఎ, ఏ, ఐ"అనే అక్షరాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఈ అక్షరాలతో కొన్ని పదాలు ఉన్నాయి. కింద చిన్న చిన్న వాక్యాలు కూడ ఉన్నయి.

పాఠం 1 లో చేసినట్లు అక్షరాలూ, పదాలూ బోధించాలి. "ఎ, ఏ, ఐ" ల మధ్య ఉన్న సామ్యతలూ, ఉచ్చారణ బేధాలూ స్పష్టంగా బోధించాలి. బొమ్మల పక్క ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న వాక్యాలు చదివించాలి. తొలి పాఠంలో చెప్పినట్లు, ముందు ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి. తర్వాత ప్రతి పిల్లవాడిచేత చదివించాలి. ఈ వాక్యాలను తెల్లబల్లమీద రాసి చదివించాలి. వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులుంటే వాటిని సరిదిద్దాలి.

పుట 89: అభ్యాసం 2 లో ప్రవేశ పెట్టబడిన అక్షరాలను పిల్లలు మళ్లీ రాయాలి.

పుట 89: అభ్యాసం 3 లో పిల్లలు నేర్చుకున్న అక్షరాలను కొత్త పదాలలో గుర్తించగలగాలి.

పుట 89: ఈ పుటలో " ఏనుగు" అనే చిన్న పద్యం టీచరు పిల్లలకు బోధించాలి.

పుట 90: అభ్యాసం 4 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 90-91: ఈ పుటలో రాసిన వచన రూపాలు పిల్లలు బాగా అభ్యాసం చేయాలి. " ఆ " భాగంలో ముందు ఇచ్చిన ఉదాహరణను అనుసరించి పదాలకు బహువచన రూపాలు రాసి పిల్లలు ఖాళీలను పూరించాలి.

పుట 91: ఇచ్చిన బొమ్మల సహాయంతో వాక్యాల్లోని ఖాళీలను పిల్లలు పూర్తి చేయాలి.

పుట 92: అభ్యాసం 8 లో పిల్లలకు తెలిసిన కొన్ని వృత్తులు బోధించాలి.

పుట 93: అభ్యాసం 9 లో ఇచ్చిన బొమ్మను కత్తిరించి ఒక మాస్క్ తయారు చేయాలి.

## పునశ్చరణ అభ్యాసాలు 9

పుట 95: అభ్యాసం 1 లో రెండు పక్క ఉన్న పదాలను జతపరచాలి.

పుట 95: అభ్యాసం 2 లో ఇచ్చిన అక్షరాల్లో సరియైన అక్షరాన్ని ఎన్నుకుని, ఖాళీలను పూరించాలి.

పుట 96: అభ్యాసం 3 లో వృత్తంలో ఉన్న అక్షరాలను ఉపయోగించి పదాల్ని రాయాలి.

పుట 97: అభ్యాసం 4 లో ఇచ్చిన బొమ్మల సహాయంతో పిల్లలు సరియైన పదం ఎన్నుకుని ఖాళీలను పూరించాలి.

# పాఠం 10

**లక్ష్యం: అక్షర బోధన – ఎ - ె, ఏ - ే**

**పఠనం, రాత పనులు**

ఈ పాఠంలో ఎకారాన్ని " ె ", ఏకారాన్ని " ే " ప్రవేశ పెట్టబడ్డాయి. వాటిలో కొన్ని పదాలు రాయబడ్డాయి. కింద చిన్న చిన్న వాక్యాలు కూడా ఉన్నాయి. "✓ , ె "ల మధ్య అంటే " క,గ,చ, త, ద, న, డ, ర, మ" లకు " కె, గె, చె, తె, దె, నె, డె, రె, మె" లకు ఉచ్చారణ భేదాలను స్పష్టంగా బోధించాలి. తర్వాత " క,గ,చ, త, ద, న, డ, ర, మ" లకు " కే, గే, చే, తే, దే, నే, డే, రే, మే" లకు ఉచ్చారణ భేదాలను కూడా బోధించాలి. అక్షరానికి తలకట్టు " ✓ " తీసి " ె , ే " ఏ విధంగా జోడించి ఉపయోగించాలో ఉపాధ్యాయుడు పిల్లలకు నేర్పించాలి. బొమ్మల పక్క ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న వాక్యాలు చదివించాలి. తొలి

పాఠంలో చెప్పినట్లు, ముందు ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి. తర్వాత  పిల్లలు చదివి వినిపించాలి. ఈ వాక్యాలను తెల్లబల్లమీద రాసి చదివించాలి. వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులుంటే వాటిని సరిదిద్దాలి.

పుట 98/99: ఈ పుటలో ఇచ్చిన పట్టికలో ప్రతి అక్షరంతో "ఎకారం" ఎలా జోడించాలని జాగ్రత్తగా గుర్తించి, పక్కన ఖాళీ స్థలంలో అక్షరాలను మళ్లీ రాయాలి.

ఈ పాఠం మొదలు పెట్టేముందు కొంత వరకు వాచిక చర్యలు చేయాలి.

**వాచిక చర్య 1:**

ఉపా: నీ తల చూపించు!

వనజ: ఇది నా తల.

ఉపా: నీ చెవి చూపించు!

ఉమ: ఇది నా చెవి.

ఉపా: నీకు ఎన్ని చెవులు ఉన్నాయి?

అమల: నాకు రెండు చెవులు ఉన్నాయి.

ఉపా: ఉమకు ఎన్ని చెవులు ఉన్నాయి?

పిల్లలు: రెండు.

ఉపా: నీ పెదవి చూపించు!

అమల: ఇది నా పెదవి.

పుట 101/102: ఈ పుటలో ఇచ్చిన పట్టికలో ప్రతి అక్షరంతో " ఏ" కారం ఎలా జోడించాలని జాగ్రత్తగా గుర్తించి, పక్కన ఖాళీ స్థలంలో అక్షరాలను మళ్లీ రాయాలి.

పుట 102: అభ్యాసం 5 లో అంకెల సహాయంతో ఖాళీలను పూరించాలి.

**వాచిక చర్య 2:**

ఉపా: నీ చేయి చూపించు!

ఉమ: ఇది నా చేయి.

ఉపా: నీకు ఎన్ని చేతులు ఉన్నాయి?

రవి: నాకు రెండు చేతులు ఉన్నాయి.

ఉపా: గురువుగారికి ఎన్ని చేతులు ఉన్నాయి?

పిల్లలు: రెండు చేతులు ఉన్నాయి.

పుట 103: అభ్యాసం 6 లో ప్రవేశ పెట్టబడిన వాక్యాలు పిల్లలు చదవాలి.

పుట 104: అభ్యాసం 7 లో ఉన్న బొమ్మను చూసి పక్కన ఉన్న వాక్యాలను చదవాలి. ముందు టీచరు ఈ అభ్యాసం మౌఖికంగా చేసి చూపించాలి. తర్వాత వాక్యాలను బట్టి కింద ఉన్న ప్రశ్నలు పిల్లలకు వేయాలి.

పుట 105: అభ్యాసం 8 లో పిల్లలు నేర్చుకున్న ఎకార, ఏకార అక్షరాలను కొత్త పదాలలో గుర్తించగలగాలి.

పుట 105: అభ్యాసం 9 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 106: అభ్యాసం 10 లో పిల్లలు తమ చేతులను రంగులో ముంచి ప్రింటు చేయాలి.

పుట 107: అభ్యాసం 11 లో రాసిన వచన రూపాలు పిల్లలు బాగా అభ్యాసం చేయాలి.

పుట 108: అభ్యాసం 12 లో చదరంలో ఉన్న అక్షరాలను ఉపయోగించి పదాల్ని రాయాలి.

పుట 109: ఈ పుటలో " అబద్ధాలు చెప్పడం మంచిది కాదు" అనే కథ ఉంది. టీచరు ఈ కథను చదివి పిల్లలకు వినిపించాలి. ఈ కథ స.డిలో కూడా ఉంది.

## పునశ్చరణ అభ్యాసాలు 10

పుట 110: అభ్యాసం 1 లో రాసిన పదాలకు పిల్లలు బహువచన రూపాలు రాయాలి.

పుట 110: అభ్యాసం 2 లో రెండు పక్కలున్న పదాలను జతపరచి జతపరచాలి.

# పాఠం 11

**లక్ష్యం: అక్షర బోధన – ఒ - ొ, ఓ - ో**

**పఠనం, రాత పనులు**

ఈ పాఠంలో ఒకారాన్ని " ొ ", ఓకారాన్ని " ో " ప్రవేశ పెట్టబడ్డాయి. వాటిలో కొన్ని పదాలు రాయబడ్డాయి. కింద చిన్న చిన్న వాక్యాలు కూడా ఉన్నాయి. " ✓, ొ "ల మధ్య అంటే " క,గ,చ, త, ద, న, డ, ర, మ" లకు " కొ, గొ, చొ, తొ, దొ, నొ, డొ, రొ" లకు ఉచ్చారణ భేదాలను స్పష్టంగా బోధించాలి. తర్వాత " క,గ,చ, త, ద, న, డ, ర, మ" లకు " కో, గో, చో, తో, దో, నో, డో, రో, మో" లకు ఉచ్చారణ భేదాలను కూడా బోధించాలి. అక్షరానికి తలకట్టు " ✓ "తీసీ

" ొ ో " ఏ విధంగా జోడించి ఉపయోగించాలో

ఉపాధ్యాయుడు పిల్లలకు నేర్పాలి. బొమ్మల పక్క ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న వాక్యాలు చదివించాలి. ఈ వాక్యాలను తెల్లబల్ల మీద రాసి చదివించాలి. వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులున్నప్పుడు సరిదిద్దాలి.

పుట 111-112: ఈ పుటలో ఇచ్చిన పట్టికలో ప్రతి అక్షరంతో "ఒకారం" ఎలా జోడించాలని జాగ్రత్తగా గుర్తించి, పక్కన ఖాళీ స్థలంలో అక్షరాలను మళ్లీ రాయాలి.

ఈ పాఠం మొదలు పెట్టేముందు కొంత వరకు వాచిక చర్యలు చేయాలి.

**వాచిక చర్య: 1.**

ఉపా: పిల్లలారా ఈ రోజు కాలం ఎలా ఉంది?
ఎండ కాలమా, వాన కాలమా?

పిల్లలు: ఈ రోజు........

ఉపా: వాన కాలంలో ఏమి ఉపయోగిస్తాం, తెలుసా?

ఉమ: గొడుగు.

ఉపా: నీకు గొడుగు ఉందా?

అమల: నాకు ఉంది.

ఉపా: రవీ! నీకు గొడుగు ఉందా?

రవి: నాకు లేదు. మా అమ్మకు ఉంది.

ఉపా: మీ తాతకు గొడుగు ఉందా?

ఉమ: అవునండి, పంతులమ్మ/పంతులుగారు మా తాతకు గొడుగు ఉంది.

ఉపా: మీ తాత గొడుగు ఏ రంగు?

పిల్లలు: నలుపు రంగు.

పుట 113: అభ్యాసం 3 లో ప్రవేశ పెట్టబడిన వాక్యాలు పిల్లలు చదవాలి.

పుట 114: అభ్యాసం 4 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 115: ఈ పుటలో ఉన్న పాటను పిల్లలకు బోధించాలి.

పుట 116/117: ఈ పుటలో ఇచ్చిన పట్టికలో ప్రతి అక్షరంతో "ఒకారం" ఎలా జోడించాలని జాగ్రత్తగా గుర్తించి, పక్కన ఖాళీ స్థలంలో అక్షరాలను మళ్లీ రాయాలి.

పుట 117: అభ్యాసం 6 లో బొమ్మలను చూసి పట్టికలో ఉన్న అక్షరాలు క్రమంలో రాయాలి.

**వాచిక చర్య: 2.**

ఉపా: పిల్లలారా ఈ బొమ్మలో ఏముంది? ఇది ఏ జంతువు?

పిల్లలు: ఇది కోతి.

ఉపా: కోతి ఎక్కడ ఉంది?

ఉమ: కోతి గోడమీద ఉంది.

ఉపా: కోతి తోక ఎలా ఉంది?

అమల: కోతి తోక పొడుగుగా ఉంది.

ఉపా: అవును, కోతి తోక పొడుగుగా ఉంది.

**వాచిక చర్య: 3.**

ఉపా: పిల్లలారా ఈ బొమ్మలో ఏముంది? ఇది ఏ పక్షి?

పిల్లలు: ఇది కోడి.

ఉపా: కోడి ఎక్కడ ఉంది?

పిల్లలు: కోడి తోటలో ఉంది.

ఉపా: కోడి ఏమంటుంది?

పిల్లలు: కోడి కొకొరొకో అంటుంది.

పుట 118: ఈ పుటలో ప్రవేశ పెట్టబడిన వాక్యాలు పిల్లలు చదవాలి.

పుట 118: అభ్యాసం 8 లో పిల్లలు నేర్చుకున్న ఓకార అక్షరాలను కొత్త పదాలలో గుర్తించగలగాలి.

పుట 119: అభ్యాసం 9 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 120: అభ్యాసం 10 లో " ఏమిటి" అనే ప్రశ్నార్థక పదం పిల్లలకు నేర్పించాలి.

పుట 121: ఈ పుటలో "లో" అనే విభక్తి పిల్లలు నేర్చుకోవాలి. ఈ అభ్యాసం బోధించే ముందు "లో" అనే విభక్తి ఉన్న పదాలు రాసినప్పుడు ఆయా పదాలలో ఏయే మార్పులు వస్తాయని స్పష్టంగా బోధించాలి.అదే విధంగా "బయట" అనే పదం పిల్లలు నేర్చుకోవాలి.

పుట 122: అభ్యాసం 12 లో సరియైన పదం ఎన్నుకుని ఖాళీలను పూరించాలి.

పుట 122: అభ్యాసం 13 లో ఇచ్చిన పదాలు క్రమంలో లేవు. పిల్లలు ఆ పదాలను క్రమంలో  పెట్టి అర్థవంతమైన వాక్యాలు రాయాలి.

పుట 123: ఈ పుటలో " ముందు, వెనక" గురించి కొన్ని వాక్యాలు రాయబడ్డాయి. టీచరు సొంతంగా ఇంకా కొన్ని ఉదాహరణల ద్వారా " ముందు, వెనక" అనే పదాల మధ్య ఉన్న భేదాలు స్పష్టంగా తెలియజేయాలి.

పుట 124: " ముందు, వెనక" గురించి పునశ్చరణ చేయడానికి ఒక రాత పని ఉంది. ఇచ్చిన బొమ్మల సహాయంతో వాక్యాలు రాయాలి.

# పునశ్చరణ అభ్యాసాలు 11

పుట 125: అభ్యాసం 1 లో ఇచ్చిన బొమ్మల సహాయంతో సరియైన పదం ఎన్నుకుని ఖాళీలను పూరించాలి.

పుట 126: అభ్యాసం 2 లో వాక్యాలను బట్టి పజల్‌ను పూరించాలి.

పుట 127: అభ్యాసం 3 లో రాసిన పదాలకు పిల్లలు ఏకవచన రూపాలు రాయాలి.

పుట 127: అభ్యాసం 4 లో కొన్ని వాక్యాలు ఇవ్వబడ్డాయి. కాని వాక్యంలో పదాలు సరియైన క్రమంలో లేవు. పిల్లలు పదాలను సరియైన క్రమంలో పెట్టి వాక్యాలు సరిగా రాయాలి.

# పాఠం 12

**లక్ష్యం: అక్షర బోధన – ఖ, ళ, శ, ణ**

**పఠనం, రాత పనులు**

**వాచిక చర్య: 1.**

పుట 128:

ఉపా: పిల్లలూ గుడి చూశారా?మీరు గుడికి వెళ్లారా?
ఇదిగో గుడి బొమ్మ. ( గుడి బొమ్మ చూపిస్తూ)
మీరు గుడికి వెళ్లారా?

పిల్లలు: అవునండి, పంతులమ్మ/పంతులుగారు వెళ్లాం.

ఉపా: అక్కడ శంఖం చూశారా?
( పెద్ద శంఖం చూపిస్తూ)

పిల్లలు: అవునండి, పంతులమ్మ/పంతులుగారు చూశాం.

ఉపా: గుడిలో ఎవరు శంఖం ఊదుతారు?

ఉమ: ఆచార్యుడు శంఖం ఊదుతాడు.

అలాగే ముక్కు, తల, ముఖం, శంఖం, తాళం మొదలైన పదాలు ఉపయోగించి వాచిక చర్యలు చేయాలి.

ఈ పాఠంలో " ఖ, ళ, శ, ణ "అనే అక్షరాలు ప్రవేశ పెట్టబడ్డాయి. ఈ అక్షరాలతో కొన్ని పదాలు రాయబడ్డాయి. కింద చిన్న చిన్న వాక్యాలు కూడా ఉన్నాయి.

పాఠం 1 లో చేసినట్లు అక్షరాలూ, పదాలూ బోధించాలి. " ఖ, ళ, శ, ణ" ల మధ్య ఉన్న సామ్యతలూ, ఉచ్చారణ బేధాలూ స్పష్టంగా బోధించాలి. బొమ్మల పక్క ఉన్న పదాలు పిల్లలు బాగా చదవగలిగినప్పుడు కింది అభ్యాసంలో ఉన్న వాక్యాలు చదివించాలి. తొలి పాఠంలో చెప్పినట్లు, ముందు ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి. తర్వాత ప్రతి పిల్లవాడు చదివి వినిపించాలి. ఈ వాక్యాలను తెల్లబల్లమీద రాసి చదివించాలి. వాక్యాలు చదివేటప్పుడు పిల్లలు సరిగా చదువుతున్నారో, లేదో గమనించి, తప్పులున్నప్పుడు సరిదిద్దాలి.

పుట 129: అభ్యాసం 2 లో ప్రవేశ పెట్టబడిన అక్షరాలను పిల్లలు మళ్లీ రాయాలి.

పుట 129: అభ్యాసం 3 లో పిల్లలు నేర్చుకున్న అక్షరాలను కొత్త పదాలలో గుర్తించగలగాలి.

పుట 130: అభ్యాసం 4 లో రాసిన వాక్యాలను ఖాళీ స్థలంలో మళ్లీ రాయాలి.

పుట 130: అభ్యాసం 5 లో " కింద, మీద, లో " అనే పదాలు ఉపయోగించి, సరియైన దాన్నితో ఖాళీలను పూరించాలి.

## పునశ్చరణ అభ్యాసాలు 12

పుట 131: అభ్యాసం 1 లో రెండు పక్కలలో ఉన్న పదాలను జతపరచాలి.

పుట 131: అభ్యాసం 2 లో రాసిన పదాలకు పిల్లలు బహువచన రూపాలు రాయాలి.

పుట 131: అభ్యాసం 3 లో రాసిన పదాలకు పిల్లలు ఏకవచన రూపాలు రాయాలి